# కాలం చెల్లినవి.. నిషేధిత మందులు

**విజయనగరం-నవభూమి:** విజయనగరంలోని అంబటి సత్తర్వు వద్ద వెంకటరత్నం మెడికల్ స్టోర్సులో శుక్రవారం రాత్రి భారీగా కాలం చెల్లిన మందులు, నిషేధిత మత్తుటానిక్‌లను విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్సుమెంట్, డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఉత్తరాంధ్ర విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్సుమెంటు ఎస్పీ బర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో ఇక్కడ తనిఖీ లు నిర్వహించారు. ఈ మెడికల్ షాపులో కొంతకాలంగా కాలం చెల్లిన ఔషధాలు, మత్తుకలిగించే టానిక్‌లు, లైసెన్సు లేని ప్రొటీన్ పౌడర్లు అమ్ముతున్నట్టు గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. వీటిని స్వాధీనం చేసుకుని నిర్వాహకుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు చెప్పారు. ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించామన్నారు. వైద్యుల సిఫార్సు లేకుండా మత్తు కలిగించే టానిక్‌లు అమ్మరాదన్నారు. నిబంధలను అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో డ్రగ్ కంట్రోలర్ రజిత, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా..అధికారులు విజయనగరం, నెల్లిమర్ల, బొబ్బిలి, రాజాం తదితర ప్రాంతాల్లోని మెడికల్ షాపుల్లో దాడులు నిర్వహించారు. డ్రగ్ కంట్రోలర్ రజిత రికార్డులను, ఔషధాలను తనిఖీ చేశారు. రాజాంలో షాపులపై కేసులు నమోదు చేశారు. బొబ్బిలి తనిఖీల్లో విజిలెన్స్, సైబర్ క్రైమ్ సీఐలు సతీష్, బి.శ్రీనివాసరావు,



డ్రగ్ఇన్‌స్పెక్టరు లావణ్య, ఈగల్ టీమ్ వెంకటేశ్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సానిగూడెంలో ఫారం పాండ్స్‌కు శంకుస్థాపన చేసిన డ్వామా పీడీ వెంకట సుబ్బారావు

**మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ ఫారం పాండ్స్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు మాగంటి మిల్లు బాబు.యలమర్తి శీను బాబు**





**దెందులూరు మార్చి 22 నవభూమి** :భూగర్భ జలాలను పెంపొందించేందుకు వర్షపు నీటిని ఆదా చేసేందుకు ప్రతి రైతు తమ వ్యవసాయ క్షేత్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫారం పాండ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని ఏలూరు జిల్లా ద్వామ పిడి వెంకట సుబ్బారావు. దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. సాని గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు అన్నారు. శనివారం దెందులూరు మండలం సానిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ క్షేత్రాల్లో ఏర్పాటు చేస్తున్న ఫారం పాండ్స్ కు జిల్లా ద్వామా పిడి వెంకట సుబ్బారావు. మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాదు (మిల్లు బాబు). సాని గూడెం గ్రామ మాజీ సర్పంచ్, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు యలమర్తి శీను బాబు . ఉపాధి హామీ పథకం దెందులూరు ఏపీవో ఫాతిమా ప్రసన్న లతో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి సభ్యులతో పాటు ఉపాధి పథకం టెక్నికల్ అసిస్టెంట్లు శ్రావణ్ కుమార్. దీప్తి. పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు టి ఏ లు ఉన్నారు.

## దెందులూరు ఉపాధి హామీ పథకం ఇంచార్జిగా ఏపీఓగా ఫాతిమా ప్రసన్న



**దెందులూరు మార్చ్ 22 నవభూమి** :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దెందులూరు మండల ఇంచార్జ్ ఏపీఓ గా ఫాతిమా ప్రసన్న శనివారం బాధ్యతలు తీసు కున్నారు. ప్రస్తుతం దెందు లూరులో ఏపీవోగా పనిచేస్తున్న దశరథ రామ్ జీ బదిలీలో భాగంగా ద్వామా కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం దెందులూరు ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న పాతీమా ప్రసన్నను దెందులూరు మండలం ఇంచార్జ్ ఏపీవోగా నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు నియమక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన ఫాతిమా ప్రసన్న మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా జాతీయ ఉపాధి హామీ పథకం లో పని కోరిన ప్రతి ఒక్కరికి కుటుంబానికి వంద రోజులు పని కల్పిస్తామని బాధ్యతగా విధులు నిర్వహిస్తానని అన్నారు.

## గుండుగోలనులో నిత్య సహాయమాత మహోత్సవాలు

**నిత్య సహాయమాత మహోత్సవాల్లో పాల్గొన్న ఏలూరు పీఠాధిపతి బిషప్ జయరావు**

**దెందులూరు మార్చి 22 నవభూమి** :ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ప్రేమ దయా కరుణ సేవాగుణం కలిగి తోటి వారికి సహాయం చేస్తూ మంచి జీవనం కొనసాగిస్తూ జీవించాలని ఏలూరు ఆర్సియం పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు అన్నారు. భీమడోలు మండలం గుండుగోలను గ్రామ పరిధిలోని నిత్య సహాయమాత మహోత్సవాలు సందర్భంగా గుండుగోలను ఆర్సియం చర్చి ఫాదర్ రెవరెండ్ కాకి చార్లెస్. పలువురు ఆర్.సి.యం చర్చి ఫాదర్ లతో దైవజనులు ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు ఆధ్వర్యంలో దివ్య పూజ బలి అర్పించారు. అనంతరం అందరి కొరకు సంఘం కొరకు రోగుల కొరకు విద్యార్థుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నిత్య సహాయ మాత దేవాలయం పరిధిలో భార్య అన్నదానం నిర్వహించారు. సంఘస్తులు క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






### 5ఎకరాల లోపల ఉన్నటువంటి ప్రతి రైతు

# ఫారం పాండ్ ఏర్పాటు చేసుకోవాలి

◆ లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు కృషి చేయాలి ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం మార్చి 22 నవభూమి** :ఐదు ఎకరాల లోపల ఉన్నటువంటి ప్రతి రైతు ఫారం పాండ్ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పేర్కొన్నారు. ప్రపంచ జల దినోత్సవంలో భాగంగా శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూడేరు మండలం చోళ సముద్రం గ్రామానికి చెందిన రైతు ఎర్రిస్వామి పొలంలో ఫారం పాండ్ ఏర్పాటుకు సంబంధించి భూమి పూజ పనులను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చోళ సముద్రం గ్రామానికి గాను మొత్తం 21 ఫారం పాండ్ లకు అనుమతి లభించాయని, వీటిలో మూడు పనులను పూర్తి చేయడం జరిగిందని, 7 పనులు వివిధ దశలలో పనులు జరుగుతున్నాయని, 11 పనులను ప్రారంభించవలసి ఉన్నాయని తెలిపారు. ఐదు ఎకరాల లోపల ఉన్న వంటి ప్రతి రైతు ఫారం ఫండ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని, అదే ఆ విధంగా ప్రతి రైతుకు అవగాహన కల్పించి వారి ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా 5 ఎకరాల కంటే తక్కువ ఉన్న వారికి కూడా ఫారం పాండ్స్ ఏర్పాటుకు ముందుకు వస్తే వారు ఏర్పాటు చేసుకునే దానికి వీలుగా అనుమతులు తీసుకొని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. అక్కడ ఉన్నటువంటి రైతులతో దీనివల్ల ఉపయోగాలు ఏ విధంగా ఉంటాయి వారి అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై రైతులు మాట్లాడుతూ ఈ ప్రాంతమంతా పల్లపు ప్రాంతం కావడం వర్షాకాలంలో వర్షపునీరు వృధాగా పోకుండా నీటి నిలువలు చేయుటకు ఉపయోగపడుతుందని,



అలాగే బోర్లలో నీటి శాతం వృద్ధి బోర్లు రీఛార్జ్ అయ్యేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ఉపయోగించుకునే విధంగా చూడాలని, ప్రతి నీటి బొట్టును వృధా కాకుండా ఒడిసిపట్టి వినియోగించుకునే విధంగా చూడాలని, ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసుకునే విధంగా అధికారులంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, ద్వామా పీడీ సలీమ్ భాష, తహసిల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కుళాయి స్వామి, ఈఓఆర్డి రాధాకృష్ణ, ఏపీఓ తులసి ప్రసాద్, సెక్రటరీ సుభాషిని, సర్పంచ్ రమాదేవి, మండల కన్వీనర్ మురళి,తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

◆ జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంత పురం మార్చి22 నవభూమి** :స్థానికఅనంతపురము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములోని ప్రధాన సమావేశ భవనంలో అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన మొదటి (ప్రణాళిక ,ఆర్థిక) స్థాయి సంఘ,రెండవ(గ్రామీణాభివృద్ధి స్థాయి సంఘం) స్థాయి సంఘ, నాలగవ (విద్యా, వైద్యం) స్థాయి మరియు ఏడవ (పనులు) స్థాయి సంఘములు, అలాగే జిల్లా పరిషత్ సంబంధిత అధ్యక్షుల వారి అధ్యక్షతన 3వ (వ్యవసాయము) స్థాయి సంఘ, 6వ (సాంఘిక సంక్షేమం) స్థాయి సంఘ మరియు 5వ స్థాయి సంఘం (స్త్రీ సంక్షేమం) సమావేశములు నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు ప్రగతి నివేదికలు మరియు వారి శాఖ ద్వారా జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను స్థాయీ సంఘ సభ్యులకు వివరించారు. అనంతరం స్థాయీ సంఘ సభ్యులు వారి సంబంధిత ప్రాదేశిక నియోజక వర్గం నందు గల సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించవలసినదిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ సంబంధిత అధికారులను అదేశించడం జరిగినది. వ్యవశాఖ అనుభంద శాఖ అయిన మైక్రో ఇర్రిగేషన్ శాఖ నుండి కౌలు రైతులకు డ్రిప్ పరికరాలు అందిస్తున్నారా అని చైర్ పర్సన్




సంభందిత అధికారులను ప్రశ్నించగా, కౌలు రైతులకు డ్రిప్ పరికరాలు అందించే విధంగా కొత్తగా ప్రభుత్వం ఉత్తర్వులను ఇచ్చిందని తెలియజేశారు, దీనిపై స్పందిస్తూ చైర్ పర్సన్ ఈ విషయం గ్రామ స్థాయిలో సంభందిత సిబ్బందితో ప్రతి రైతుకు చేరేలాగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాలలో చర్యలు తీసుకోవాలని, జిల్లా ప్రజా పరిషత్ జడ్పిటిసిల సభ్యుల తరపున ప్రతి విద్యార్థి పరీక్షలు బాగా రాయాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశాలలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రామచంద్రా రెడ్డి ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య సంబంధిత స్థాయీ సంఘాలలోనిజెడ్.పి.టి.సి.సభ్యులు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు..

# కోసిగి దొరల నివాసంలో సినిమా షూటింగ్

◆ సందడి సందడిగా మారిన దొరల నివాసప్రాంతం

**కోసిగి.మార్చి22 (నవభూమి)** మండల కేంద్రమైన కోసిగి లోని రైల్వే గేటు సమీపంలో గల దొరల నివాసంలో శనివారం నాడు ఒక రోజు సినిమా సూటింగ్ జరిగింది. దీంతో దొరల నివాసం, మరియు ఆప్రాంతమంత సదర్శకులతో సందడి, సందడిగా మారింది. కోసిగి దొరలు అంటే ఒక చరిత్ర కలిగిన కుటుంబం .దొరల కుటుంభం నుండి అప్పట్లో స్వర్గీయ సత్య నారాయణ దొర ఏఐసీసీ మెంబర్‌గా, పలు పర్యాయాలు ఎమ్మిగనూరు సమితి శాసన సభ్యులుగా ఎన్నికై పనిచేయడం జరిగింది.కోసిగి దొరలు అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారు లేరు.కాలక్రమేనా అందరూ స్వర్గస్తులు కావడంతో , ప్రస్తుతం వారి కుమారులు ఆ ఇంట్లో వుంటున్నారు.అప్పట్లో అయితే ఆఇంటి వైపు కన్నెత్తి చూడాలంటేనే వణికిపోయేవారు. జిల్లా వాసులు. టి.జి విశ్వప్రసాద్ నిర్మాతగా, జమ్మూ గౌరీ నాయుడు దర్శకత్వంలో తీస్తున్న .గరివిడి లక్ష్మి సినిమా షూటింగ్ తో కోసిగి కూడా బుల్లితెరమీద కనిపించినట్లయిందని కోసిగిలో యూత్, విద్యావంతులు సంతోషం వ్యక్తం చేస్తూ చర్చించికుంటున్నారు. అచ్చం పల్లెటూరి వాతావరణంలో తీస్తున్న ఈ



సినిమాలో హీరో గా రాగ మయూరి,హిరోయిన్‌గా ఆనంది నటిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటివరకు కోసిగిలో సినిమా సూటింగ్ అనేది ఎప్పుడూ జరుగలేదు.పచ్చని పల్లెటూరి వాతావరణంలో సినిమా షూటింగ్ జరుగుతుందన్న విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు,యువకులు తండోపతండాలుగా దొరల నివాసం దగ్గరకు చెరుకున్నారు.అలాగే. సినిమా నిర్వాహకులు కొంతమంది కోసిగి యూత్ కూడా సినిమాలో నటించే అవకాశము కల్పించడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సూటింగ్ సందర్భంగాఎటువంటి ఇబ్బంది తలలెత్తకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.

### గుంటూరు డిప్యూటి మేయర్ రేసులో

# 56వ డివిజన్ కార్పొరేటర్

◆ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్

**గుంటూరు, మార్చి 22 (నవభూమి)** గుంటూరు పట్టణంలో గత కొద్ది రోజుల నుండి రాజకీయాలు బాగా రసవత్తరం గా మారాయి. మేయర్, డిప్యూటి మేయర్ ల పీఠాల పై కూటమి కార్పొరేటర్లు అందరూ ఆశలు పెంచుకుంటున్నారు. డిప్యూటీ మేయర్ పదవి కోసం గుంటూరు తూర్పు నియోజకవర్గం 56వ డివిజన్ కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పదవి కోసం వీరు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని కలిసినట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యంగా వీరికి కలిసి వచ్చే అంశం ఏమిటంటే పట్టణం లో ఉన్న రెండు నియోజకవర్గాలలో ఆర్య వైశ్య ఓటర్లు సుమారుగా 80 వేలు నుండి 90 వేలు వరకు ఓటర్లు ఉండటం గమనార్హం. కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ ఆర్య వైశ్య కులానికి చెందిన మహిళ. వీరి భర్త ఆయిశెట్టి శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) వీరు కాపు కులమునకు చెందిన వ్యక్తి. ప్రస్తుతం ఉన్న కూటమి కార్పొరేటర్లలో ఆర్య వైశ్య కులంలో గెలుపొందిన ఒకే ఒక మహిళ వీరు. వీరు గత కొన్ని సంవత్సరముల నుండి ఆయిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ ను సేవా దృక్పథంతో నడుపుతున్నారు. ఈ ట్రస్టు ద్వారా కోవిడ్ సమయాలలో ఎంతోమంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు, కూరగాయలు, పాలు పండ్లు పంపిణీ చేసి ఓటర్ల మనసులు గెలుచుకొని గత ఎన్నికలలో కార్పొరేటర్ గా ఎన్నిక అయినారు. గత ఎన్నికలలో వీరిని పార్టీ మనిషిగా చూడకుండా కోవిడ్ సమయాలలో సేవా దృక్పథంతో పనిచేసిన వ్యక్తులుగా గుర్తించి ఆ డివిజన్ ఓటర్లు వీరికి పట్టం కట్టారు. అప్పటినుండి వీరు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఈ దంపతులు ప్రజాభిమానాన్ని చూరగొన్నారు.



డివిజన్ ప్రజలు కూడా వీరికి ఎల్లప్పుడూ అన్ని విషయాలలో సహకరిస్తూ ఉంటున్నారు.ఈ కార్పొరేటర్‌కు డిప్యూటీ మేయర్ పదవి రావాలని ఇలాంటి వ్యక్తులు పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు చేస్తూ పట్టణ అభివృద్ధికి తోడ్పడతారని డిప్యూటీ మేయర్ పదవి రావాలని డివిజన్ ప్రజలుఅందరూ ఆశపడుతున్నారు.

## గుండుగోలనులో అతి తక్కువ ఫీజుకే నాణ్యమైన క్రమశిక్షణతో ఉత్తమ విద్య బోధన



**దెందులూరు మార్చి 22 నవభూమి** :గుండుగోలనుతో పాటు పోతు నూరు. రత్నాపురం. కోరుకొల్లు. భీమడోలు శివారు గ్రామాల వారందరూ పెరుగుతున్న టెక్నా లజీకి అనుగుణంగా క్రమశిక్షణతో ఉత్తమ విద్య విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అతి తక్కువ ధరకే గురజాడ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అందిస్తున్నామని గుండుగోలను గురజాడ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత పాతూరి విద్యానంద బాబు అన్నారు. గుండుగోలు గ్రామంలోని భోగరాజు వారి వీధి.పాత ఆంధ్ర బ్యాంకు బిల్లింగ్ భవనంలో నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు ఎంతో క్రమశిక్షణతో మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే తరగతులను నిర్వహిస్తున్నామని చిన్నతనం నుండి అవగాహనతో కూడిన విద్యను మంచి వాతావరణంలో ఒత్తిడి లేని విద్యను అందిస్తూ డిజిటల్ క్లాస్ రూమ్ లో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. అత్యంత అనుభవం, అర్హత ,.అంకితభావం కలిగిన ఉపాధ్యాయులచే ప్రతి విద్యార్థి విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టి ఉత్తమ విద్యను కాలమునకు అనుగుణంగా పెరుగుతున్న అత్యంత టెక్నాలజీకి అనుగుణంగా అందించడమే మా గురజాడ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యొక్క ప్రత్యేకత అని అన్నారు. గత 23 సంవత్సరాలు నుండి విద్య పాఠశాలను నడిపిన అనుభవంతో అనేకమంది విద్యార్థులను మంచి పౌరులుగా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన అనుభవంతో మన గుండుగోలు గ్రామంలోనే గురజాడ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ను నిర్వహిస్తున్నామని అందరూ వినియోగించుకోవాలని అన్నారు.

## సేద్యపు నీటి కుంట శంకుస్థాపన



**పెద్దారవీడు-నవభూమి:** పెద్దారవీడు మండలం దేవరాజుగాట్టు పంచాయతీ శివాపురం గ్రామం వద్ద సేద్యపు నీటి కుంట (ఫారం పాండ్) ను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వర్షాభావ పంటలకు ఈ నీటి కుంటలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అవసరమైన రైతులు ప్రతి ఒక్కరూ నీటి కుంటాలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసి మాట నిలబెట్టుకున్న సీఎం**

**మాదిగలు చంద్రబాబుకు రుణపడి ఉంటాం**



**ఎమ్మిగనూరు, మార్చి 22 (నవభూమి):** రాష్ట్రంలో ముప్పై ఏళ్ల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న తరుణంలో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి మాదిగలు ముప్పై ఏళ్ల న్యాయ వర్గీకరణకు అండగా నిలిచిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి,యువ నేత విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,హెూం మంత్రి అనితకి,ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి,అసెంబ్లీలో తీర్మానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని హలహర్వి గ్రామ దళిత టీడీపీ నాయకులు పేర్కొన్నారు.నందవరం మండలం హలహర్వి గ్రామంలో ఎస్సీ కాలనీ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి గ్రామ దళిత టిడిపి నాయకులు పాలాభిషేకం చేసి,హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ కు అండగా నిలిచిన సీఎం నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర మాదిగలు అందరూ కట్టుబడి ఉన్నామని,రాష్ట్రంలో మాదిగలు సంక్షేమం,అబివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని వారు అన్నారు.ముప్పై ఏళ్ల నుండి మాదిగ జాతి కోసం పోరాటం చేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద క్రిష్ణ మాదిగ అన్నకు పాదాభివందనమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు యం ప్రభుదాసు,యం చిన్నదావీదు,సురేష్,యేసేపు, ఆనందు,ఇమ్మానీయేలు, ఆంధ్రయ్య,జి దుబ్బన్న,ముక్కరన్న,ప్రభాకర్,గాలి సంసోన్,పౌలు, డేవిడ్,జాన్,పెద్దయ్య, జయరాజు, ఏసేపు,భూషణం,జయన్న, బుడ్డన్న, ఏసన్న,బంగారి,తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం, మార్చి 22 నవభూమి** :ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం అనంతపురం అర్బన్ మునిసిపల్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవం ,మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటి సంరక్షణపై అవగాహన పెంచుకోవాలి, ప్రతి నీటిబొట్టును విలువైనదిగా భావించాలని ఎంపీ పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు, మజ్జిగ పంపిణీ చేయడం గొప్ప విషయమని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, శ్రీరామ వాటర్ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## రబీకి కష్టకాలం

**రాజాం-నవభూమి:**జిల్లాలో రబీలో పంటల సాగు తగ్గుముఖం పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. గతంలో ఖరీఫ్ కింద వరి పండించేవారు. రబీలో మొక్కజొన్న, వేరుశెనగ, చెరకు, నువ్వు, పెసర, మినుము, ఉలవలు వంటి ఆరుతడి పంటల సాగు ఉండేది. కానీ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులపై అంతులేని నిర్లక్ష్యం కొనసాగింది. వర్షాకాలంలో మాత్రమే ప్రాజెక్టులకు నీరందే పరిస్థితి. మడ్డువలస, నారాయణపురం, తోటపల్లి ప్రాజెక్టుల వద్ద నీటి లభ్యత లేకుండా పోయింది. వర్షాకాల సమయంలో నీటినిల్వ చేసుకునే ప్రయత్నాలు జరగలేదు. ప్రాజెక్టులకు మరమ్మతులు లేకపోవడంతో నిల్వ చేసినా నీరు ఉండని పరిస్థితి. సంక్రాంతి తరువాత భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. దీంతో మోటార్లకు సైతం నీరు అందని దుస్థితి. ఈ కారణాలతో రబీ సాగంటేనే రైతు విముఖత చూపుతున్నారు.వరితో పాటు ఇతర పంటలతోనే..రైతులకు వరితో పాటు ఇతర పంటలు పండితేనే స్వాంతన చేకూరేది. జిల్లాలో మాత్రం ఆ పరిస్థితి లేదు. ఏడాదికేడాది రబీ సాగు తగ్గుముఖం పడుతోంది. రబీ సాగు సాధారణ విస్తీర్ణం 65,809 హెక్టార్లు. కానీ ఈ ఏడాది 45,137 హెక్టార్లు సాగు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో ఇంత సాగు అన్నది అనుమానమే. అధికారులు మాత్రం ఫర్వాలేదని చెబుతున్నారు. జిల్లాలో వరి తరువాత ఎక్కువగా సాగుచేసే పంటల జాబితాలో మొక్కజొన్న, చెరకు, నువ్వు, వేరుశెనగ ఉన్నాయి. రబీ పంటలకు మద్దతు ధర, గిట్టుబాటు ధర కల్పించడం లేదు. దీంతో దళారులు, వ్యాపారులు రైతుల శ్రమను దోచుకుంటున్నారు. ఈ కారణాలన్నీ రబీలో సాగు తగ్గుముఖం పట్టడానికి కారణాలుగా తెలుస్తోంది.

## నేడు ఆత్మకూరులో ఆత్మీయ సమావేశం

**ఆత్మకూరు నవభూమి :**ఆత్మకూరు పట్టణ పరిధిలోని జిల్లా వైద్యశాల సమీపంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు చంద్రారెడ్డి పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు తెలిపారు.రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి23 వ తేదీ (ఆదివారం)ఉదయం 9 గంటలకు నెల్లూరు నుండి బయలు దేరి ఆత్మకూరు అతిథి గృహం చేరుకుంటారని తెలిపారు.10 గంటలకు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి తో కలసి ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.,సాయంత్రం 4 గంటలకు ఆత్మకూరు ప్రభుత్వ వైద్య శాల పనితీరు పై సమీక్ష చేస్తారు.రాత్రికి నెల్లూరు చేరుకుని రాత్రి బస చేస్తారని తెలిపారు.24వ తేదీ ఉదయం (సోమవారం) నెల్లూరుమూలాపేట లోని వేణు గోపాల స్వామి దేవాలయం బోర్డు మీటింగ్‌లో పాల్గొంటారు.సాయంత్రం నెల్లూరు నుండి తాడేపల్లి వెళతారని డిపిఓ కార్యాలయ అధికారులు తెలిపారు.

## ఆత్మీయ సమావేశానికి సర్వం సిద్ధం

### విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిళ్లు పంపిణీ

### ముఖ్య అతిథులుగా మంత్రి ఆనం, ఎంపీ విపిఆర్ సభకు భారీ ఏర్పాట్లు






**ఆత్మకూరు నవభూమి :**ఆత్మకూరు పట్టణ పరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు అన్ని పూర్తి అయ్యాయని పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి తెలిపారు. స్థానిక వంద పడకల జిల్లా వైద్యశాలకు కు సమీపంలో మొన్న మైదానంలో ప్రత్యేక సభ ఏర్పాట్లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి అందించనున్న ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశానికి సిద్ధం చేసిన ఏర్పాట్లను ఆత్మకూరు సిఐ గంగాధర్ ఎస్సైలు జిల్లాని, సాయి పరిశీలించారు. సభ వేదిక వద్ద చేస్తున్న ఏర్పాటులను చూసి ఆయన పలు సూచనలు చేశారు.

## ఎంపీ హరీష్ మధుర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం (నవభూమి)**అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ ఆయన కార్యాలయంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు , రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు , ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు , నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గొల్లకోటి చిన్న గారు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గా గారు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల ఇంజనీరింగ్ సహాయకులతో సమీక్ష



**సీతారామపురం మార్చి 23 (నవభూమి):**సీతారామపురం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి భాస్కర్, మండల ఇంజనీరింగ్ సహాయకులతో, సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం సమీక్ష సమావేశంలో భాగంగా, ఆయన మాట్లాడుతూ మండలంలోని 14 పంచాయతీలలో, ఇంకా ఎవరైనా వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల నిర్మాణం, చేసుకోని వారు ఉంటే వారికి అవగాహన కల్పించి, త్వరగతిన వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మరుగుదొడ్లు నిర్మాణానికి ప్రజలు వెంటనే ఇంజనీరింగ్ సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోని, మరుగుదొడ్లను నిర్మించుకోవాలని, మండల అభివృద్ధి అధికారి భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి భార్గవి,ఇంజనీరింగ్ సహాయకులు బాలినేని ప్రవీణ్ కుమార్,చిన్నయ్య, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటాయించిన లక్ష్యాలను చేరుకుని మత్స్య సంపద పెంచేవిధంగా అధికారులు కృషి చేయాలి





**అనంతపురం మార్చి22 నవభూమి :**కేటాయించిన లక్ష్యాలను చేరుకుని మత్స్య సంపద పెంచే విధంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వపేర్కొన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 2024-25 సంవత్సరంకుగాను చెరువుల నందు 40% సబ్సిడీతో చేప పిల్లలు(80-100 ఎం ఎం వదులు కార్యక్రమంలో భాగంగా కూడేరు మండలం కొర్రకోడు గ్రామంవద్దనున్న పిఏబిఆర్ డ్యాం వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పి.ఏ.బి.ఆర్ రిజర్వాయరు 2700.00 హెక్టార్ల విస్తీర్ణం కలిగి వున్నదని. ఈ రిజర్వాయరు నందు 2024-25 సంవత్సరమునకు గాను 5. 00 లక్షల చేపపిల్లలు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా సీడ్ స్టాకింగ్ కమిటీ సభ్యులు మరియు ప్రజల సమక్షంలో ఉచితంగా వదలడం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు పీఏబీఆర్ డ్యాం నందు నీరు పుష్కలంగా ఉన్నందున వారికి అదనంగా 10 లక్షల చేప పిల్లలను సరఫరా చేయవలసిందిగా కొర్రకోడు గ్రామంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ని కోరారు. దీనికి సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు తయారుచేసి పంపవలసిందిగా అధికారులకు సూచించారు.పి.ఏ.బి.ఆర్ మత్స్య అభివృద్ధి అధికారి పరిధిలో మైనర్ ఇర్రిగేషన్ 21 చెరువులకు గాను 2927.4 హెక్టార్ల మరియు 02 రిజర్వాయర్లకు గాను 6403.02 హెక్టార్ల విస్తీర్ణం కలవు. వీటి యందు గల మత్స్య సంపదను ప్రతి ఫసలీ సంవత్సరమునకు లీజు మొత్తం నిర్ణయించి కలెక్టరు గారి ఆమోదంతో లీజుకు ఇవ్వబడును. అందులో 50 శాతం వాటా ధనము నీటి వినియోగదారుల సంఘాలకు, 30 శాతం వాటాధనము సంబంధిత గ్రామ పంచాయతీలకు, 20 శాతం వాటాధనము మత్స్యశాఖ వారికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పి.ఏ.బి.ఆర్ మత్స్య అభివృద్ధి అధికారి పరిధిలో 1434 వ ఫసలీనకు 23 చెరువులకు గాను నీరు వచ్చిన 15 చెరువులను మత్స్యసహకార సంఘములకు గుత్తకు ఇవ్వడమైనది. తద్వారా రూ.6,69,111/- ఆదాయం వచ్చినది వీటి ద్వారా 2884 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి పొందడం జరిగినదని, యంపిఆర్ డ్యాం రిజర్వాయరు నందు కూడేరు మరియు వజ్రకరూరు మండలం నుండి మత్స్యకారులకు 2024-25 సంవత్సరమునకు 100 లైసెన్సులు లక్ష్యంగాను 85 లైసెన్సులు మంజూరు చేయగా రూ.41,225/- ఆదాయం వచ్చినదని తెలిపారు.పి.ఏ.బి.ఆర్ పరిధి నందు 11 మత్స్య సహకార సంఘములు మరియు 03 మహిళా మత్స్య సహకార సంఘం కలవని, మొత్తం 1134 మత్స్యకారులు కలరని, ఇందులో 50 సంవత్సరములు పై బడిన మత్స్యకారులకు 144 మందికి మత్స్యకార యన్.టి.ఆర్. పించను కానుక ద్వారా రూ.4,000/- ప్రతి నెల లబ్ది పొందుతున్నారని, పి.ఏ.బి.ఆర్ పరిధి నందు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకము ద్వారా జనరల్ కు 40%, మహిళ, మరియు యస్.సి వారికి 60% సబ్సిడీ ద్వారా 13 చిన్న తరహా చేపల కొట్టులు ఏర్పాటు చేయడం జరిగినదని, అలాగే ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు ప్రభుత్వ ప్రమాద భీమా ద్వారా 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగినదని ప్రభుత్వం మత్సకారులకు అనేక విధాలుగా సహాయ సహకారాల అందిస్తున్నదిని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, డ్వామా పీడీ సలీమ్ భాష, తహసిల్దార్ మహబూబ్ బాషా, ఫిషరీస్ డిడి శ్రీనివాస నాయక్, ఎఫ్టిఎఫ్ ఆసిఫ్, బాబు నాయక్, అధికారులు, ప్రజా ప్రతినిధులు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గొట్టిపాటి వర్ధంతి

◆ దివ్యాంగులకు 40 స్కూటీలు పంపిణీ ◆ మంత్రి గొట్టిపాటి రవికుమార్







**అద్దంకి, మార్చి 22 (నవభూమి)** విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పెదనాన్న మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి వేడుకలు అద్దంకి నియోజకవర్గం లో ఘనంగా జరిగాయి. తొలుత యద్దనపూడి గ్రామానికి చేరుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్థానికంగా ఉన్న పెదనాన్న హనుమంతరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అద్దంకి చేరుకున్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అద్దంకి పురపాలక సంఘం కార్యాలయంలో గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.దాతలు సంస్థల సహాయ సహకారాలతో సేకరించిన సుమారు 40 త్రిచక్ర స్కూటీ లను దివ్యాంగులకు మంత్రి గొట్టిపాటి అందించారు. అనంతరం లబ్ధిదారులైన 17 మంది కి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. దివ్యాంగులకు స్కూటీలు అందించడానికి ముందుకు వచ్చి, అద్దంకి నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేసే కార్యక్రమంలో భాగమైనందుకు దాతలను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు.అద్దంకి అభివృద్ధికి దాతలు ముందుకు రావడం శుభ పరిణామమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గతంలో కూడా సిఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి గుర్తు చేశారు. నియోజకవర్గంలోని చాలా ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చకచకా జరుగుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 9 కమిటీ హాల్ లో నిర్మించినట్లు మంత్రి వెల్లడించారు. వచ్చే ఏడాదికి మరో 10 కమ్యూనిటీ హాల్ లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు. దాతల సహకారంతో అద్దంకి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి మహిళా విద్యార్థికి ఉచితంగా సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం ప్రజావేదిక నిర్వహించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నియోజకవర్గంలో కొంత మంది దీపం పథకం లబ్ధిదారులకు సబ్సిడీ అందడం లేదు అనే విషయాన్ని మంత్రి గొట్టిపాటి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సచివాలయం ఉద్యోగులతో చర్చించి ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు సబ్సిడీ అందేలా ఆదేశాలు జారీ చేశారు.

## ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించండి

### డిఎంహెచ్ఓ డా.ఈ.బి.దేవి



**అనంతపురం మార్చి 22 నవభూమి :**వేసవి కాలం కారణంగా ఇటీవల జిల్లాలో ఎండ తీవ్రత అధికమవుతున్న పరిస్థితుల్లో వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులు, రైతులు,వ్యవసాయ పనులు చేయు కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఇటుకుల బట్టి దగ్గర పనిచేయు కార్మికులు,పశువులు, గొర్రెలు మరియు మేకల కాపర్లు, మరి ముఖ్యంగా వృద్ధులు, పసిపిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఎండల తీవ్రత నుంచి రక్షణ పొందాలని ఉదయం10 గం లోపు ,సాయంత్రం 4 గంటల తరువాత వేళలలోనే పనులు ముగించుకోవాలని కోరారు.తప్పని పరిస్థితిలో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు-తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించడం. -తలకు టోపీ పెట్టుకోవడం, -రుమాలు చుట్టుకోవడం, - ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు నీటిని మరిముఖ్యంగా ఓరల్ రీహైడ్రేషన్ నీటిని తాగడం , నిమ్మరసం తాగడం చేయాలనికోరారు- వడదెబ్బ లక్షణాలు తల నొప్పి, తల తిరగడం, నీరసం, జ్వరం, నాలుక ఎండిపోవడం, స్పృహ కోల్పోవడం, మున్నగు లక్షణాలు వున్న యడల వెంటనే దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ప్రజలకు వడ దెబ్బ గురించి అవగాహన కల్పించాలని, ముక్యంగా ఓ ఆర్ ఎస్ యొక్క ప్రాముఖ్యతాను అందరికి తెలియపరచాలని అలాగే ,ఓ ఆర్ ఎస్ అందు బాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వేసవికాలం కారణంగా ఇటీవల జిల్లాలో ఎండ తీవ్రత అధికమవుతున్న పరిస్థితుల్లో ముఖ్యంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులు, రైతులు,వ్యవసాయ పనులు చేయు కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఇటుకుల బట్టి దగ్గర పనిచేయు కార్మికులు,పశువులు, గొర్రెలు మరియు మేకల కాపర్లు, మరి ముఖ్యంగా వృద్ధులు, పసిపిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఎండల తీవ్రత నుంచి రక్షణ పొందాలని ఉదయం10 గం లోపు మరియు సాయంత్రం 4 గంటల తరువాత వేళలలోనే పనులు ముగించుకోవాలని కోరారు.- తప్పని పరిస్థితిలో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు-తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించడం. -తలకు టోపీ పెట్టుకోవడం, ం-రుమాలు చుట్టుకోవడం, ం ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు నీటిని మరి ముఖ్యంగా ఓరల్ రీహైడ్రేషన్ నీటిని తాగడం , నిమ్మరసం తాగడం చేయాలనికోరారు.

## ఉపాధి హామీ పథకం పనులపై సిబ్బందితో సమీక్ష



**సీతారామపురం మార్చి 22 (నవభూమి) :**సీతారామపురం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ మండలంలోని 14 పంచాయతీలో ఉన్న క్షేత్ర సహాయకులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా ముందుకు సాగాలని, ఎవరూ కూడా అలసత్వం వహించకుండా ఉపాధి కూలీల సంఖ్య మెరుగుపరిచే విధంగా ప్రతి పంచాయతీ క్షేత్ర సహాయకులు ముందుకు సాగాలని అన్నారు. కూలీల సంఖ్య మెరుగుపరిచే విధంగా కొనసాగుకుంటే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మేదరమెట్ల జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం... ఒకరు మృతి



**మేదరమెట్ల, మార్చి 22 (నవభూమి) :**మేదరమెట్ల జాతీయ రహదారి పై శనివారం వేకువజామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైవే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అద్దంకి పట్టణం, దామవారిపాలెం కు చెందిన ఏలూరి. ఆదినారాయణ %ం/శీ% పోతురాజు (24) తన సొంత పనులను నిమిత్తం ఒంగోలు వెళ్లి పనుల ముగించుకొని తిరిగి తన ఊరు అద్దంకి కి ప్రయాణిస్తున్నాడు. ఆ క్రమంలో శనివారం వేకువజామున మేదరమెట్ల పైలాన్ సమీపానికి చేరుకోగానే ఆదినారాయణ ద్విచక్ర వాహనాన్ని, గుర్తు తెలియని మరో వాహనం బలంగా ఢీ కొట్టింది వెళ్ళిపోయింది. ఘటనలో ఆదినారాయణ రోడ్డుపై పడటంతో, తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. రాత్రి సమయం కావడంతో ప్రమాదానికి కారణం అయిన వాహనం ఆచూకీ లభించలేదు. విషయం తెలుసుకున్న మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ సంఘటన పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## చిరుధాన్యాలలో మెరుగైన పోషక విలువలు



**బాపట్ల - నవభూమి :** చిరుధాన్యాలు చిన్నవే అయిన పోషక విలువలలో మహా మెరుగైనవి అని జన్యు శాస్త్ర మొక్కలశాస్త్ర విభాగం ప్రొఫెసర్ హెడ్ డాక్టర్ లాల్ అహ్మద్ తెలిపారు.సేంద్రియ చిరుధాన్యాలు సాగు,సస్య రక్షణ,ఆరోగ్య ఉపయోగాలు ఆధారిత ఉత్పత్తులపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు పోషక ఆహార ఘనులు అని చిరుధాన్యాలు వాతావరణ మార్పులను తట్టుకుంటాయని వివరించారు.రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ మెంబర్ సెక్రటరీ డాక్టర్ మండవ శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరుధాన్యాల యొక్క ఆరోగ్య ఉపయోగాలు వివరించారు.సేంద్రియ పద్ధతిలో చిరుధాన్యాలు కలుపు మందులు ఉపయోగించకుండా ఎలా పండిచాలో రైతులకు వివరించారు.చిరుధాన్యాలను ఆశించే పురుగులు వాటి నివారణ చర్యలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కీటక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ డాక్టర్ టీ.మధుమతి,వ్యవసాయ వాతావరణ శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ కే.శ్రీనివాసరావు,డాక్టర్ వినయ్‌కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్,డాక్టర్ ఎన్.కిరణ్‌కుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.తుషార తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకుడు రాకేష్ వర్మ జన్మదిన వేడుకలు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల శాసనసభ్యులు వేగేశ న నరేంద్ర వర్మ ముద్దుల తనయుడు రాకేష్ వర్మ జన్మదిన వేడుకలు శాసనసభ్యులు నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మందపాటి ఆంద్రయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి,శాలువా కప్పి సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, చేజర్ల సతీష్, చాపల సోమయ్య, ఆడే వంశీ, అయినంపూడి షాలెం రాజ్, సంగీతం ప్రసాదు, సలగల రాజా, శ్రీను,మురళి తదితరులు పాల్గొన్నారు

# ఆయకట్టు పెంపుతోనే 15 శాతం వృద్ధిరేటు



**విజయనగరం-నవభూమి** వ్యవసాయ రంగంలో జిల్లా 15 శాతం పైగా వృద్ధి రేటు సాధించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టరు అంబేడ్కర్ తెలిపారు. తోటపల్లి కుడి ప్రధాన కాలువ, తారక తీర్థసాగర్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని త్వరలో జరిగే సదస్సులో ముఖ్యమంత్రిని కోరనున్నట్లు చెప్పారు. కలెక్టర్ల సదస్సు ఈనెల 25, 26 తేదీల్లో అమరావతిలో జరగనున్న నేపథ్యంలో 2025-26 జిల్లా అభివృద్ధి ప్రణాళికపై శుక్రవారం ఆయన సమీక్షించారు. కలెక్టరు మాట్లాడుతూ తోటపల్లి కుడి కాలువ, తారకతీర్థరామ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా అదనంగా 50 వేల ఎకరాల ఆయకట్టు పెరుగుతుందన్నారు. తద్వారా వ్యవసాయ రంగంలో అదనపు ఉత్పత్తిని, ఆదాయాన్ని సాధించే అవకాశం ఉంటుంద న్నారు. దీంతోపాటు నగరానికి మంచినీటి సరఫరా, భోగాపురం ఎయిర్‌పోర్టుకు నీటి సరఫరా అవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాల్సిన అవసరాన్ని సీఎంకు వివరిస్తామని చెప్పారు. సమావేశంలోని సీపీవో బాలాజీ, డీఆర్‌డీఏ పీడీ కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. మానాపురం ఆర్‌వోబీ కాంట్రాక్టర్‌కు నోటీసులు..మానాపురం ఆర్‌వోబీ నిర్మాణం ఆలస్యం అయినందున కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేయాలని కలెక్టరు అంబేడ్కర్ ఆదేశించారు. నోటీసు అందిన రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని, లేకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. శుక్రవారం తన చాంబర్లో ఆర్ అండ్ బీ అధికారులతో సమావేశమై ఆర్‌వోబీ పనులపై సమీక్షించారు ఈ పనులు 2021 జూన్‌లో ప్రారంభం అయ్యాయని, ఒప్పందం ప్రకారం ఈ ఏడాది జనవరి 23కు పూర్తి చేయాల్సి ఉందని అన్నారు. ఇప్పటికే 780 రోజులు ఆలస్యమైందని, దీనివల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని అన్నారు

## నేడు విజయవాడలో రాష్ట్ర స్థాయిలో మాజీ సైనికులకు ఎన్నికలు

### బులెట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

### అభ్యర్థి తాండ్ర సాంబశివరావు విజ్ఞప్తి



**బాపట్ల-నవభూమి :** విజయవాడలో రాష్ట్ర స్థాయిలో మాజీ సైనికులకు ఎన్నికలు ఆదివారం జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ అభ్యర్థి మాజీ సైనిక సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబాశివరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మొట్ట మొదటిసారి మాజీ సైనికులకు రాష్ట్ర స్థాయి అసోసియేషన్ కోసం ప్రత్యక్షంగా జరుగుతున్న ఎన్నికలు విజయవాడలోని ఫ్రీడం ఫైటర్స్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర నలుమూలలు నుంచి వస్తున్న మాజీ సైనికులు అందరూ సౌకర్యవంతమైన ప్రయాణం చూసుకుని జాగ్రత్తగా రావాలని కోరారు. తాండ్రకి ప్రత్యర్థిగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అధ్యక్షుడు గరిమెళ్ళ శివ నాగేశ్వరరావు బరిలో ఉన్నట్లు తెలిపారు. ఉపాధ్యక్ష పదవికి అనంతపురం జిల్లా అధ్యక్షులు పి.విశ్వేశ్వరరావు ఒక వైపు బరిలో ఉండగా ఆయన ప్రత్యర్థిగా కర్నూలు జిల్లా అధ్యక్షులు పేరయ్య చౌదరి బరిలో ఉన్నారన్నారు. ప్రధాన కార్యదర్శి పదవికి రాజమండ్రికి చెందిన ప్రముఖ న్యాయవాది డాక్టర్ సూరెడ్డి శివకుమార్ పోటీ చేస్తూ ఉండగా, ఆయన ప్రత్యర్థిగా ప్రకాశం జిల్లా గిద్దలూరు అసోసియేషన్ సెక్రటరీ ఎం. గురుప్రసాద్ పోటీ చేస్తున్నారని తెలిపారు. సంయుక్త కార్యదర్శిగా శ్రీకాకుళం జిల్లా పలాస అసోసియేషన్ అధ్యక్షులు మన్మథరావు ఒక వైపు బరిలో ఉండగా ఆయన ప్రత్యర్థిగా విశాఖపట్నం జిల్లా మద్దిలపాలెం వాస్తవ్యులు కాకి వెంకట రమణా రెడ్డి పోటీ చేస్తున్నారని కోశాదికారిగా విజయవాడ ఎన్టీఆర్ జిల్లా సెక్రటరీ ఉమామహేశ్వర రావు పోటీలో ఉండగా ఆయన ప్రత్యర్థిగా చిత్తూరు జిల్లా సీనియర్ మాజీ సైనికులు కలీశెట్టి సిద్దయ్య పోటీలో ఉన్నారన్నారు.


## ఈ నెలాఖరు లోపు ఇంటి పన్నులు చెల్లించాలి



**బాపట్ల - నవభూమ :** బాపట్ల పురపాలక సంఘమునకు 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు గానూ చెల్లించవలసిన ఇంటి పన్నులు, నీటి చార్జీలు, ఖాళీ స్థలము పన్నులు చెల్లించుటకు ఇంకనూ వారం రోజులు మాత్రమే ఉన్నదని బాపట్ల పురపాలక సంఘం కమీషనరు జి. రఘునాథ రెడ్డి తెలిపారు. ఆస్థి యజమానులు వెంటనే పురపాలక సంఘం నందు ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్‌లో గాని, వార్డు సచివాలయము నందు గాని ఆన్లైన్‌లో గాని పన్నులను చెల్లించి తగు రశీదు పొందవలెనని తెలిపారు. చివరి రెండు రోజులు అనగా ఈ నెల 30 ఉగాధి పండుగ ఈ నెల 31 రంజాన్ పండుగ కారణంచే శెలవు దినముల్కెనప్పటికి పన్నులు చెల్లించుకొబడునని కమిషనర్ తెలిపారు.

## మత్స్య సంపద, ఆక్వా సాగు పెంచడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం

### మత్స్య శాఖ రాష్ట్ర కమిషనర్ రమా శంకర్‌నాయక్



**బాపట్ల - నవభూమి :** మత్స్య సంపద, ఆక్వా సాగు పెంచడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మత్స్య శాఖ రాష్ట్ర కమిషనర్ రమా శంకర్ నాయక్ అన్నారు. బాపట్ల జిల్లా పర్యటనకు వచ్చిన కమిషనర్ రమా శంకర్ నాయక్ స్థానిక కలెక్టరేట్‌కు శనివారం చేరుకున్నారు. జిల్లాకు తొలిసారిగా వచ్చిన కమిషనర్‌ను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛంతో అభినందనలు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ఉన్నారు. అనంతరం బాపట్ల, చీరాలలోని రొయ్యల హేచరీలు, పాలీచీట్ యూనిట్లు, బయోఫ్లోక్ టెక్నాలజీతో నడిచే యూనిట్లు, రొయ్యల ఫామ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు బి.కృష్ణ కిషోర్, మత్స్యశాఖ అధికారులు, ఆక్వా చెరువులు, ప్రాసెసింగ్ యూనిట్ల నాయకులు తదితరులు ఉన్నారు.

## బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు అందిస్తున్న సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు ఉగాది రోజున రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు మహోన్నత సేవా పథకం అందుకోనున్న సందర్భంగా ఈ రోజు బాపట్ల సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం లో డిఎస్పీ రామాంజనేయులు ను బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, ఎస్సై విజయ్ కుమార్, మరియు పోలీస్ సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



### వ్యవసాయం,మత్స్య సంపద


# ఉత్పత్తుల విస్తీర్ణంతో ఆదాయం వృద్ధి



**బాపట్ల - నవభూమి :** వ్యవసాయం,మత్స్య సంపద ఉత్పత్తుల విస్తీర్ణంతో ఆదాయం వృద్ధి అయ్యే లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. వివిధ శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు. వ్యవసాయ రంగంలో వృద్ధిరేటు 10.70 శాతం లక్ష్యంతో అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. రసాయన ఎరువులు, పురుగు మందులు లేని సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 28,184 హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం సాగు చేశామన్నారు. ఏడు శాతం ఉత్పత్తి పెరుగుదల అయ్యేలా 30,998 హెక్టార్లకు సేంద్రియ వ్యవసాయం సాగు లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. తద్వారా జిల్లాకు రూ.4,943 కోట్లు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మత్స్య సంపద, ఆక్వా సాగు ద్వారా ఏడాదిలో రూ.12,440 కోట్లు ఆదాయం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఏడాదిలో 13.41 వృద్ధిరేటు సాధన దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధిపై రూపొందించే సమగ్ర ప్రణాళికను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అతి తక్కువ నిధులతో ఆరు బీచ్‌లను అభివృద్ధి చేయడం ద్వారా ఏడాదికి రూ.535 కోట్లు ఆదాయం లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామన్నారు. పర్యాటకంపై 18.88 వృద్ధిరేటు ఉంటుందన్నారు. అటవీ సంపద వృద్ధి చేయాలని ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఉద్యాన పంటలు అదనంగా 1,650 హెక్టార్లకు విస్తరింప చేసే లక్ష్యంతో అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. విస్తీర్ణం పెరుగుదలతో ఉత్పత్తులు అధికం అవుతాయని తద్వారా రూ.4,065 కోట్ల ఆదాయం జిల్లాకు వస్తుందన్నారు. 11.49 శాతం వృద్ధిరేటు సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. మూడువేల హెక్టార్లలో సూక్ష్మ, బిందు సేద్యం సాగయేలా రైతులను చైతన్య పరచాలన్నారు. రానున్న ఏడాదిలో 20శాతం వృద్ధిరేటు సాధన దిశగా అధికారులు అడుగులు వేయాలన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా సంప్రదాయ పద్ధతిలో 54,654 గేదెలు, ఆవులు ఉత్పత్తి చేయాలని లక్ష్యం కాగా, కృత్రిమ పద్ధతిలో 49,675 గేదెలను ఉత్పత్తి చేయాలన్నారు. దీంతో పాల దిగుబడి మరింత పెరిగి ఆదాయం రూ.6,630 కోట్లకు చేరే లక్ష్యంతో 15.20 శాతం వృద్ధిరేటుగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రాన్కెట్, ఇసుక, కంకర వనరులతో రూ.110 కోట్ల ఆదాయం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. అలాగే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల విస్తరణతో వార్షికాదాయం రూ.1,941 కోట్లకు పెరిగేలా లక్ష్యాలు రూపొందించాలన్నారు. తద్వారా 37.51శాతం వృద్ధిరేటు పెరుగుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో రైల్వే లైన్ ద్వారా రూ.109 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. తాజాగా రైల్వే గూడ్స్ రేకో వంటి తదితర వనరులతో ఏడాదిలో వృద్ధిరేటు 5.83శాతం పెరగనుందన్నారు. గ్రామీణ నీటి సరఫరా మరింత పెంచడానికి రూ.167 కోట్లు పనులు చేయాలని ఆయన తెలిపారు. ప్రజా ప్రయోజనం కొరకు పైప్ లైన్ల నిర్మాణం పెంచాలన్నారు. విద్యుత్ శాఖ ద్వారా రూ.731 కోట్లు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రచించాలన్నారు. ప్రస్తుతం రూ.17.91 కోట్లతో సబ్ స్టేషన్ నిర్మాణాలు లక్ష్యంగా పనులు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బెట్టింగ్‌లకు పాల్పడినా..ప్రోత్సహించినా

# చట్టపరమైన కఠిన చర్యలు



**బాపట్ల-నవభూమి :** యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బెట్టింగ్ వలన కలిగే అనర్థాల గురించి జిల్లా ప్రజలకు, యువతకు అవగాహన కలిగించేందుకు జిల్లా ఎస్పీ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 22 నుండి ఐపీఎల్ మ్యాచ్లు మొదలవుతున్నాయన్నారు. వీటిని అదునుగా చేసుకొని కొందరు స్వార్ధపరులు, చెడు నడత కలిగిన వ్యక్తులు క్రికెట్ బెట్టింగ్‌లకు తెరలేపే అవకాశం ఉందన్నారు. బెట్టింగ్‌లకు బలి అవుతున్నవారిలో ఎక్కువ శాతం యువతే ఉంటున్నారన్నారు. సులభంగా అధిక నగదును అర్జించవచ్చునని యువతకు ఆశ చూపుతూ బెట్టింగ్ ఊబిలో దించుతారన్నారు. ఒక్కసారి బెట్టింగ్‌లకు అలవాటు పడితే వాటి నుండి బయటకు రావడం కష్టతరం అవుతుందన్నారు. బెట్టింగ్‌లో ఒకసారి ఆదాయం వచ్చినా పలుమార్లు నష్ట పోవడం జరుగుతుందన్నారు. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికి, చేసిన అప్పులను తీర్చడానికి యువత దొంగతనాలకు, ఇతర నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారన్నారు. బెట్టింగ్ అనేది పెనుభూతం లాంటిదని, ఆశ చూపి అధ:పాతాళానికి నెట్టేస్తుందని యువత దానికి బలికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రికెట్ మ్యాచ్‌లను వినోదం కోసం మాత్రమే చూడాలని, బెట్టింగులు వైపు మొగ్గు చూపకూడదన్నారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై, తమ ఉజ్వల భవిషత్తు పై దృష్టి సారించాలన్నారు. తమ తల్లిదండ్రుల ఆశయాల సాధన కోసం ఉన్నతంగా జీవించాలన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. బెట్టింగులకు పాల్పడుతుంట్లయితే వారికి నచ్చచెప్పి ఆ ఊబిలో నుండి బయటకు తీసుకురావాలన్నారు. గతంలో బెట్టిం గ్‌లకు పాలపడిన వారిపై, అనుమానితులపై నిఘా ఉంచా మన్నారు. జిల్లాలో ఎవరైనా బెట్టింగులను నిర్వహించినా, అమా యకులను, యువతను బెట్టింగ్ అను ఊబిలోకి లాగాలని ప్రయత్నించినా ఉపేక్షించ బోమని, నిర్వాహుకులను గుర్తించి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు తెలిస్తే డయల్ 112/100కు (లేదా) సంబంధిత పోలీస్ అధికారులకు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.


# ఆ రోడ్డు.. అలా వదిలేశారు!

**శృంగవరపుకోట-నవభూమి:** సోంపురం-అనందపురం రోడ్డు దాదాపు 16 కిలోమీటర్లు ఉంది. దీని విస్తరణకు రూ.39 కోట్లు అంచనా వ్యయంతో 2021 అక్టోబరు 20న గత వైసీపీ ప్రభుత్వం పను లు చేపట్టింది. వెడల్పు చేసేందుకు రోడ్డుకు అనుకుని ఉన్న గ్రామాల ఇళ్లకు మార్కింగ్ ఇచ్చారు. కొన్ని గ్రామాల్లో ఆ ప్రకారం యజమానులు ఖాళీ చేశారు. మరికొన్ని గ్రామాల్లో అధికారులే తొలగించారు. ఇంత వరకు బాగానే ఉంది. కాంట్రాక్టరు రోడ్డు నిర్మాణం సగమే పూర్తి చేశారు. మిగతా సగం తవ్వేసి వదిలేశారు. విస్తరణలో ఎంత స్థలం పోతుందో తెలియక ప్రజలు కొత్త నిర్మాణాలను చేపట్టలేకపోతు న్నారు. దీనికితోడు రోడ్డు గుంతలమయమై పోవడంతో ఆ రోడ్డులో ప్రయాణం చేసేందు కు ప్రజలు నాలుగేళ్లుగా నరకయాతన పడు తున్నారు. వైసీపీ ప్రభుత్వం తవ్వి వదిలేసిన ఈ రోడ్డును.. ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. అయినా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఈ రోడ్డులో ప్రయాణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఈ మండలాల పరిధిలో రోడ్డు.. ఈ రోడ్డులో ఒక కిలోమీటరు లక్కవరపు కోట మండలం సోంపురం కూడలి పరిధి లోను, మరో కిలోమీటరు అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం అనందపురం కూడలి పరిధిలో ఉంటుంది. మిగిలిన రోడ్డంతా వేపాడ మండల పరిధిలో ఉంటాయి. ఈ రోడ్డుకు అనుకుని సోంపురం, అరిగిపాలెం, జగ్గయ్యపేట, సీతంపేట, వల్లంపూడి, వేపాడ, భర్తవానిపాలెం, చినగుడిపాల, నీలకంఠ రాజపురం గ్రామాలు ఉన్నాయి. ఈరోడ్డుకు కిలోమీటరు నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో జాకేరు, గుడివాడ, కరకవలస, చామలాపల్లి, దబ్బిరాజుపేట గ్రామాలు ఉన్నాయి. సోంపురం గ్రామాన్ని కలుపుకుని జాకేరు, కరకవలస, చామలాపల్లి, దబ్బిరాజుపేట గ్రామాల నుంచి వల్లంపూడి వరకు ఈ రోడ్డుకు అనుసంధానంగా మరో రోడ్డు కూడా ఉంది. ఈ రోడ్డు పక్కన గ్రామాలు, వీటి శివారు గ్రామాలు మారిక, వెంకయ్యపాలెం, పోతుబందిపాలెం వాసులు ఎటు నుంచి ఎటు వెళ్లాలన్నా సోంపురం-అనందపురం రోడ్డుకు రావాల్సిందే. అలాగే సీతంపేట సమీపం నుంచి ఆతవ గ్రామానికి ఉన్న రెండు కిలోమీటర్ల రోడ్డు నుంచి కూడా సోంపురం-అనందపురం రోడ్డుకే రావాలి. వేపాడ మండల కేంద్రం నుంచి వాయిల్పాడు గ్రామానికి రోడ్డు ఉంది. ఈ రోడ్డుకు అనుకుని విలుపర్తి, దుంగాడ, చామలడవి వంటి చిన్నచిన్న గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల ప్రజలు కూడా వేపాడ మండల కేంద్రం వద్ద ఉన్న సోంపురం-అనందపురం రోడ్డు నుంచే ప్రయాణం చేయాలి. బానాది, బల్లంకి గ్రామాల నుంచి ఇదే పరిస్థితి. ఇలా మండలంలోని దాదాపు 32 పంచాయతీలకు చెందిన ప్రజలకు కీలక ఆధారం ఈ రోడ్డు. మండల వ్యవస్థ అవిర్భావం నుంచి ఈ రోడ్డు అభివృద్ధితో పాటు విస్తరణ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. రెండేళ్ల తర్వాత పనులు..జిల్లాలో వేపాడ మారుమూల మండలం కావడంతో ఎన్నో ఏళ్లగా ఈ రోడ్డు విస్తరణ కోసం స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఈ రోడ్డుకు నిధులు కేటాయించింది. రోడ్డుపనులు చేపట్టేలోపు ప్రభుత్వం మారింది. 2019లో వైసీపీ అధికారం చేపట్టింది. పనులు వెంటనే



చేపడితే టీడీపీకి పేరొస్తుందని భావించి కొద్దిరోజులు ఈ రోడ్డు పనులను మూలన పెట్టింది. రెండేళ్ల తర్వాత పనులు చేపట్టినా సగంలోనే వదిలేసింది. ఆతర్వాత మొదలుపెట్టి ఎన్నో ఏళ్లుగా జరగని రోడ్డు అభివృద్ధి తాము చేపడుతున్నామని గత వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు గొప్పలు చెప్పుకున్నారు. దీంతో వేపాడ, శృంగవరపుకోట, లక్కవరపుకోట, అనకాపల్లి జిల్లా కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అయితే ప్రజల ఆనందాన్ని వైసీపీ ప్రభుత్వం అవిరి చేసింది. సీతంపేట గ్రామానికి ఇరువైపులా కిలోమీటరు పైబడి విస్తరణకు కాంట్రాక్టర్ రోడ్డు తవ్వేసి వదిలేశారు. రాతిపిక్కను పరిచినా వర్షాలకు లేచిపోయి రోడ్డు గుంతలుగా మారింది. దబ్బిరాజుపేట గ్రామానికి వేళ్లే లింకు రోడ్డు వద్ద, వల్లంపూడి కల్లాల వద్ద ఉన్న బస్సుషెల్డర్ సమీపంలో అయితే భారీ గుంతలు పడ్డాయి. బరువుతో వచ్చే వాహనాలు ఎక్కడ బోల్తాడతాయోనని డ్రైవర్లు భయపడుతున్నారు. వేపాడ-వల్లపూడి జంటగ్రామాల మధ్య కూడా ఇలాంటి గోతులే ఉన్నాయి. జగ్గయ్యపేట దాటిన తరువాత వేపాడ వేళ్లే రోడ్డులో మలుపు వద్ద గుంతలు మరింత ప్రమాదంగా మారాయి. భర్తవానిపాలెం సమీపంలోను ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలో ఈ రహదారి మీదుగా ప్రయాణం చేయాలంటేనే ప్రజలు హడలిపోతున్నారు. ఫ రోడ్డు విస్తరణలో భాగంగా గ్రామాల్లో నివాసాలను ఇంకా తొలగించాల్సి ఉంది. వేపాడ-వల్లంపూడి గ్రామాల్లో సగం తొలగించి వదిలేశారు. నివాసాల్లో రోడ్డుకు అవసరమయ్యే భాగాన్ని తొలగించేందుకు కొన్ని గ్రామాల్లో మార్కింగ్ కూడా ఇచ్చారు. మార్కింగ్ వరకు తొలగిస్తే మిగిలిన స్థలంలో కొత్త ఇళ్లు కట్టుకోవచ్చని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పుడు విస్తరణ పనులు అపేయడంతో స్థలమెంత పోతుందో తెలియక వారంతా అయోమయంలో పడ్డారు. వారంతా ప్రస్తుత ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. అధికారం చేపట్టి 8నెలలు గడిచాయి. గిరిజన గ్రామాలకు కూడా ప్రభుత్వం రోడ్లు వేయిస్తోంది. ఈ నేపథ్యంలో సగంలో అగిపోయిన సోంపురం-అనందపురం రోడ్డును కూడా పూర్తి చేస్తారని భావిస్తున్నారు.

## వైభవంగా ఎంపి హరిష్ మాధురీ పుట్టినరోజు వేడుకలు



**అమలాపుర మార్చి21( నవభూమి ప్రతినిధి) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా కోనసీమ ముద్దు బిడ్డ అభివృద్ధి ప్రధాత లోక్ సభ మాజీ స్పీకర్ స్వర్గీయ గంటి మోహన చంద్ర బాలయోగి తనయుడు అమలాపురం ఎం పి హరిష్ మాధురీ జన్మదిన వేడుకలు శనివారం అమలాపురం లో ఎర్ర వంతెన వద్ద, ఘనంగా నిర్వహించారు. స్వాగత ద్వారాల వద్ద బారీ పూల దండలు జెసిబిల సహాయంతో సిద్ధంచేసారు, బాణాసంచా కాలుస్తు భాజా భంత్రిలతో వేధిక వద్దకు ఊరేగింపుతో తీసుకుని వచ్చారు. కేక్ కట్ చేయించిన వెంటనే నాయకులు శుభాకాంక్షలు తెలిపేందుకు బారీసంఖ్యలో క్యూ లో నిలిచి పుష్పగుచ్చాలుతో పూలదండలతో శాలువాలతో సత్కరించే ందుకు పోటీ పడ్డారు . దివ్యాంగులకు మోటారు వాహనాలను అందజేసారు. రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. జన్మదిన రోజు వేడుకలో పాల్గొన్నవారందరికి విందు వేర్పాటు వేసారు. టి డిపి శ్రేణులు కూటమి నాయకులు అధికారులు తోపాటు పాత్రికేయులు అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండేపూడి సత్యనారాయణ అధ్వర్యంలో చొల్లంగి అప్పాజీ . సీనియర్ పాత్రికేయులు. రాజకీయ విశ్లేషకుడు బి ఎ జె డబ్ల్యు రెడ్డి బాబు. కుడుపూడి సుబ్బారావు టి గోయింద్ ద డాల త్రిమూర్తులు వాకపల్లి వెంకన్న ఆకుల తేజ శుభాకాంక్షలు తెలిపారు. అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుబాష్ పి గన్నవరం శాసనసభ్యులుగిడ్డి సత్యనారాయణ . ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు. క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు .రాష్ట్ర టిడిపి కార్యదర్శి . సీనియర్ నాయకులు మెట్ల రమణబాబు . అముడా చైర్మెన్ అల్లాడ స్వామినాయుడు. కంకటాల రాంబాబు . తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.


## 27న కౌతాళం గ్రామ పంచాయతీలో వేలం పాట

### ఆసక్తి గలవారు పాల్గొనవచ్చు సర్పంచ్ పాల్ దినకర్



**కౌతాళం, మార్చి22(నవభూమి):** కౌతాళం గ్రామ పంచాయతీకి ప్రతిఫలం ఇచ్చు బండిమెట్ట, కమేళ, దినసరి మార్కెట్ లకు ఈనెల 27 వ తేదీన వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ యస్.పాల్ దినకర్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక పంచాయతీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆదోని డివిజనల్ పంచాయతీ అధికారి నూర్జహాన్ ఆధ్వరంలో పంచాయతీ ఈవో పీఆర్ డీ యోగేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బి.శివప్ప సమక్షంలో బహిరంగ వేలం పాట వేయడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి గలవారు గురువారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయంలో నగదు డిపాజిట్ చేసి పాల్గొనాలన్నారు.

## యూనివర్సిటీ టాపర్‌గా హేమ విజిత



**అమలాపురం. మార్చి 22.(నవభూమి ప్రతినిధి) :** వైద్యశాస్త్రంలో అమలాపురం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ కరాటం హేమ విజిత విశాఖపట్నం గీతం యూనివర్సిటీ టాపర్ గా నిలిచిందని ఆమె తండ్రి కెవి ఆర్ నరసింహారావు శనివారము తెలిపారు . ఆయ అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల కరస్పాండెంట్ గా పనిచేస్తున్నారు. హేమ విజేతను యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్. ప్రశంస పత్రంతో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అభినందించి నట్టు వివరించారు ఈ సందర్భంగా హేమ విజిత ను శ్రీ వెంకటేశ్వర కళాశాల ప్రిన్సిపాల్ కె మనోహర్. సేవ రత్న కరాటం ప్రవీణ్. ఎండి శ్రావణ్ దిలీప్. కే పద్మావతి. వై వరప్రసాద్. సౌందర్య. డాక్టర్ ఎం శ్రీరామ్. ఎం గోపాలరావు. ఎం విజయలక్ష్మి. అఖిల్ కుమార్. శివప్రసాద్. రామారావు. వెంకటేశ్వరి. కుమారి. సత్తిరాజు ఘనంగా సత్కరించి అభినందించారు.. అలాగే పూర్వ విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహించే 12 మంది ఉగాది పురస్కారాలను ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహించే 12 మంది ఉగాది పురస్కారాలను ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ తిరుపతి పాండురంగ విఠలేశ్వర్ కి ఉత్తమ సేవా పథకం, బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు కు మహోన్నత సేవా పథకం, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, అడ్మిన్ ఆర్.ఐ షేక్. మౌలుద్దీన్ లకు సేవా పథకాలు వచ్చారు. బాపట్ల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 7 గురు పోలీస్ సిబ్బందికి సేవా, ఒకరికి ఉత్తమ సేవా పథకాలు వచ్చాయి.

# ఫారంపాండ్స్ రైతన్నలకు వరం



**ఓర్వకల్లు-నవభూమి:**కూటమి ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన ఫారంపాండ్స్ నిర్మాణం రైతన్నలకు వరం లాంటిదని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శనివారం డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ ఓర్వకల్లు మండలంలోని పూడిచెర్ల గ్రామానికి రానున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యేతోపాటు అధికారులు పరిశీలించారు. ఫారంపాండ్స్ నిర్మాణ భూమిని, బహిరంగ సభ స్టేజీని పరిశీలించి ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అధికారులు సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేసి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు అప్పట్లోనే ఫారంపాండ్స్ రైతు పొలాల్లో ఏర్పాటు చేశామన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ ఫారంపాండ్స్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల ఫారంపాండ్స్ నిర్మాణం కోసం డిప్యూటీ సీఎం ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఫారంపాండ్స్ నిర్మాణంతో భూగర్భ జలాలు పెరగడమే కాకుండా వాటి కింద సాగు చేసిన పంటలకు సాగు నీరు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని, ఆర్థికంగా బలపడతాయన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ సీఎం బహిరంగ సభకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. పాణ్యం నియోజకవర్గ సమస్యలు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు
విద్యాసాగర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీడీ లక్ష్మన్న, ఏపీవో కుమారసాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ వైపు మండే ఎండలు

### మరోవైపు విద్యుత్ కోతలు

### దాహంతో అల్లాడుతున్న పల్లెలు

### గుక్కెడు మంచి నీటి కోసం ప్రజల ఇబ్బందులు



**కౌతాళం,మార్చి22(నవభూమి):** వేసవి తాపంతో జనం తల్లడిల్లి పోతున్నారు. ఫిబ్రవరి నుండే మండే ఎండలు మనుషులను కకావికలం చేస్తుంది. పల్లెలు దాహంతో అల్లాడిపోతున్నాయి. ఓ వైపు వేసవి తాకిడి మరో వైపు నీటి ఏద్దడి వెరసి మనుషులు పశు పక్షాదులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయి. కర్నూల్ జిల్లా పశ్చిమ ప్రాంతం అయిన కౌతాళం మండలాన్ని ఎప్పుడూ అతి వృష్టి-అనావృష్టి వెంటాడుతుంది. ప్రతి ఏటా వర్షాలు అంతంతగానే కురుస్తాయి. తీవ్ర వర్షభావ పరిస్థితులు వల్ల సరిగా పండక వచ్చిన అరకొర పంట చేతికి రాక అన్నదాత ఆర్థికంగా నష్ట పోతున్నాడు. మార్కెట్ లో దిగుబడులకు గిట్టుబాటు ధరలు లేక దళారీల చేతల్లో మోసపోతున్నాడు. రావాల్సిన దిగుబడి రాక వ్యవసాయం వదులుకోలేక రైతులు చాలా అష్ట కష్టాలు పడుతున్నారు. ఆచార సంప్రదాయం లో భాగంగా ప్రతి ఏటా వచ్చే పండగలు , దేవర్లు ముగించుకొని పల్లె ప్రజలు బతుకు దెరువు కోసం గ్రామాలు వదిలి నగరాల బాట పట్టారు. ఉపాధి హామీ పథకం ఉన్న పల్లెల్లో ఎటువంటి పని లేక ఊళ్ళకు ఊళ్లు ఖాళీ అవుతున్నాయి. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు నెలలు కావస్తున్న డబ్బులు కూలీలకు అందడం లేదు. ఇలాంటి కరువు పరిస్థితుల్లో ప్రభుత్వం నుండి ఆదరణ లేక ప్రకృతి సహకరించక ప్రజానీకం దిక్కు తోచని పరిస్థితి ని ఎదురుకొంటున్నారు. పాలకులు, అధికారుల వైఖరి పై అనేక విమర్శలు వస్తున్నాయి.

## మాడుగుల సంత వేలం పాట రూ.9.24 లక్షలు



**మాడుగుల మార్చి 22 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో సంత వేలం పాట ను గ్రామానికి చెందిన మాటూరి కొండలరావు (కొండాజీ) 9.24 లక్షలకు పాట పాడి సొంతం చేసుకున్నారు. ఏడాదికి ఒక సారి జరిగే ఈ సంత వేలం పాట ను గ్రామ పంచాయితీ ఇన్చార్జి ఈ ఓ పి ఆర్డి పీ ఎల్.సతీష్ కుమార్ సమక్షం లో , సర్పంచ్ ఎడ్ల కళావతి , పంచాయితీ కార్యదర్శి కె.మూర్తి బాబు ఆధ్వర్యం లో ఈ వేలం పాట నిర్వహించారు. 21 మంది 2.50 లక్షలు డిపాజిట్ , 2.50 లక్షలు సాల్వెన్స్ అందించి ఈ వేలం పాట లో పాల్గొన్నారు.గత ఏడాది 8 లక్షల 80 వేలకు పాట పాడగా , ఈ ఏడాది 9 లక్షల 24 వేల రూపాయలకు పాట పాడి మాటూరి కొండల రావు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రామ ధర్మాజ , మాజీ ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు , బొమ్మి శెట్టి శ్రీనివాసరావు , జవ్వాది వరహాలు , పంచాయితీ అసిస్టెంట్ అనుసూరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ

**బాపట్ల – నవభూమి :** నియోజకవర్గంలో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి హాస్పిటల్ పెదకాకాని వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకుని కంటి శుక్లాలు ఉన్న వృద్ధులకు ఆపరేషన్లు నిర్వహించిన వారికి శనివారం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న వృద్ధులకు కంటి పరీక్షలు చేస్తే దాదాపు 93 మందికిపైగా కంటి శుక్లాలతో బాధపడుతున్నట్టు నిర్ధారణ అయ్యిందన్నారు.వారి అందరిని మా ఫౌండేషన్ తరపున విడతల వారిగా పెదకాకాని శంకర కంటి హాస్పిటల్‌కు పంపించి ఆపరేషన్‌లు చేపించడం జరిగిందన్నారు. ఆపరేషన్‌లు చేయించుకొన్న వారికి శనివారం నాణ్యమైన కళ్ళజోళ్ళను ఉచితంగా అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా నాణ్యతలో రాజీ పడకుండా ఖర్చు ఎక్కువైన సరే మంచి కళ్ళజోళ్ళను అందించామన్నారు.రాబోయే రోజుల్లో మా ఫౌండేషన్ ద్వారా మరోసారి వైద్య శిబిరం నిర్వహించి మరింత మందికి కంటి వైద్య సేవలు అందించడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో శంకర కంటి హాస్పిటల్ పెదకాకాని వైద్య సిబ్బంది,తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.



# 25 వేల నీటి కుంటలు



**కర్నూలు-నవభూమి** భూగర్భ జలాలు పెరిగితేనే తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది. భూమిలో తేమ శాతం సంరక్షించాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రాల్లో నీటి కుంటలు (ఫారంపాండ్స్) తవ్వకాలు శ్రీకారం చుట్టింది. అన్నదాతల్లో చైతన్యం కలిగించి ప్రతి పంచాయతీలో పదికి తగ్గకుండా రాష్ట్రంలో రెండు లక్షల నీటికుంటలు తవ్వాలనే లక్ష్యం పెట్టుకున్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఫారంపాండ్స్ తవ్వకాల కోసం రైతులను ప్రోత్సహించింది. తద్వారా కూలీలకు ఉన్న ఊళ్లోనే వంద రోజులు పని దినాలు కల్పించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిర్లక్ష్యం చేశారు. మళ్లీ సీఎం చంద్రబాబు సారథ్యంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ పథకం నిధులతో నీటి కుంటల తవ్వకాలకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి జిల్లాలో 25 వేల నీటి కుంటలు తవ్వడం లక్ష్యం.ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 808 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్‌జీఎస్) అమలులో భాగంగా 6.25 లక్షలకు పైగా జాబ్ కార్డులు జారీ చేశారు. అందులో పనులకు హాజరయ్యే యాక్టివ్ జాబ్ కార్డులు 5.75 లక్షల వరకు ఉన్నాయని డ్వామా రికార్డులు ద్వారా తెలుస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1.68 కోట్ల పని దినాలు కల్పించాలని లక్ష్యం. పంట కాలువలు పూడికతీత, ఊట కుంటలు, సరిహద్దు కందకాలు, గోకులాలు, సోక్ పిట్స్, చెరువులు, కుంటలు నవీకరణ.. వంటి పనులు ద్వారా కర్నూలు జిల్లాలో కూలీల వేతనాలు (లేబర్ బడ్జెట్) రూ.231.55 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ కోసం రూ.73.08 కోట్లు ఖర్చు చేశారు. నంద్యాల జిల్లాలో కూలీల వేతనాలు కోసం రూ.167,69 కోట్లు, సామగ్రి కోసం రూ.55.01 కోట్లు ఖర్చు చేశారు. రైతు పొలాల్లో నీటి కుంటలు (ఫారంపాండ్స్) తవ్వకాలు చేయడం వల్ల భూగర్భ జలాలు పెంచడంతో పాటు భూమిలో తేమ శాతం, పశువులకు తాగునీరు, పంటలకు పురుగు మందులు పిచికారి నీరు అందుబాటులో ఉంటుంది. దీంతో రైతులను చైతన్యపరిచి రాష్ట్ర వ్యాప్తంగా ఓ ఉద్యమంలా ఈ కార్యక్రమం చేపట్టనున్నారు.ఉమ్మడి జిల్లాలో 25 వేలు నీటి కుంటలు రైతులల్లో చైతన్యం కలిగించి రాష్ట్రంలో 2 లక్షల నీటి కుంటలు తవ్వాలని డ్వామా అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో నెలకు 10 ఫారంపాండ్స్ చొప్పున మూడు నెలల్లో 30 తవ్వాలని లక్ష్యం. ఉమ్మడి జిల్లాలో 808 పంచాయతీలు, మజరా గ్రామాల్లో దాదాపు 25 వేల నీటి కుంటలు తవ్వకానికి లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. వీటి కోసం సుమారుగా రూ.93-95 కోట్లు ఖర్చు చేయనున్నారు. దీంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ జల ప్రయోజనాలు కలిగించేలా రైతు పొలాల్లో 8 మీటర్లు వెడల్పు, 8 మీటర్లు పొడవు, 2 మీటర్లు లోతుతో 128 చదరపు మీటర్లు ఫారంపాండ్స్ తవ్వకానికి రూ.38,400 ఉపాధి హామీ నిధులు ఖర్చు చేయనున్నారు. రైతు ఆసక్తి ఉంటే 25 మీటర్లు పొడవు, 25 మీటర్లు వెడల్పు, 2 మీటర్లు లోతుతో 1,250 చదరపు మీటర్లతో ఫారంపాండ్ తవ్వకుంటే రూ.3.75 లక్షలు ప్రభుత్వ వెచ్చిస్తుంది. బోరుబావులు తగ్గరలో నీటికుంటలు తవ్వకుంటే బోర్లలో నీటిఊట పెరిగి సాగునీటి తీరుతాయని డ్వామా అధికారులు పేర్కొంటున్నారు.పూడిచెర్లలో ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం పవన్ రాష్ట్ర వ్యాప్తంగా నీటి కుంటలు తవ్వకాన్ని సీఎం చంద్రబాబు ప్రభుత్వం నీటికుంటలు తవ్వకాన్ని ఉద్యమంలా చేపట్టింది. గ్రామీణాభివృద్ధి శాఖను చూస్తున్న డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ శనివారం (నేడు) ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు సూర రాజన్న పొలంలో గడ్డపార చేపట్టి నీటి కుంట తవ్వకం పనులకు శ్రీకారం చుడతారు. కలెక్టరు పి. రంజిత్‌బాషా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేతృత్వంలో పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఉదయం 9.45 గంటలకు కర్నూలు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి (ఓర్వకల్లు) విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి రోడ్డు మార్గంలో పూడిచెర్లకు చేరుకుంటారు. 10.10 గంటలకు ఫారంపాండ్ పనులను ప్రారంభిస్తారు. అనంతరం ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకొని 11.45 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వెళ్తారు.పవన్ సార్.. వీటిపై దృష్టి సారించండి:ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు జనవరి నుంచి ఇప్పటి వరకు దాదాపు మూడు నెలలుగా వేతనాలు అందలేదు. కూలీలు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవతున్నారు. ఉపాధి పనులకు వెళితే సకాలంలో కూలీ డబ్బులు రావడంతో లేదని ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. కర్నూలు జిల్లాలో దాదాపు రూ.25-30 కోట్లు వరకు బకాయి ఉందని తెలుస్తుంది. నంద్యాల జిల్లాలో కూడా రూ.16-18 కోట్లు బకాయి ఉందని అధికారులే అంటున్నారు. తక్షణమే కూలీ డబ్బులు చెల్లించాలి.పల్లె పండుగ కార్యక్రంలో భాగంగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.67.58 కోట్లతో 830 సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడితే 792 పూర్తి చేశారు. దాదాపు రూ.40 కోట్లకు పైగా బిల్లులు బకాయి ఉన్నాయి. నంద్యాల జిల్లాలో రూ.85.12 కోట్లలో 1,093 సీసీ రోడ్ల పనులు చేపట్టి 945 పనులు పూర్తి చేశారు. 145 పనులు పురోగతిలో ఉన్నాయి. ఇక్కడ కూడా బిల్లులు అందక పనులు చేసిన కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు.పశుపోషణ ఆధారంగా జీవనం సాగిస్తున్న రైతులకు ఉపా?ధి హామీ పథకం నిధులతో గోకులం షెడ్లు నిర్మిస్తారంటే.. ఉత్సాహంతో రైతులు ముందుకు వచ్చారు. కర్నూలు జిల్లాలో రూ.21.92 కోట్లతో 959 గోకులం షెడ్లు మంజూరు చేశారు. రూ.9.76 కోట్లు ఖర్చు చేసి 651 షెడ్లు నిర్మాణం పూర్తి చేశారు. నంద్యాల జిల్లాలో రూ.19.61 కోట్లతో 854 గోకులం షెడ్లు మంజూరు చేస్తే.. 529 షెడ్లు పనులు పూర్తయ్యాయి. 325 షెడ్లు పురోగతిలో ఉన్నాయి. వీటికి కూడా బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి నిర్మంచుకున్న రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించి బకాయి నిధులు విడుదల చేసి కూలీలు, రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. నేడు పూడిచర్లలో జరిగే ఫారంపాండ్స్ పనుల ప్రారంభోత్సవం సభలో స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నారు.

# ప్యాకెట్లు.. బాటిళ్లతో సరఫరా



**రాజమహేంద్రవరం-నవభూమి :**మినరల్ వాటరే.. తాగండి పరవాలేదు.. ఇదీ ప్రస్తుతం ఎక్కడికి వెళ్లినా గ్లాసుతో నీళ్లిచ్చి ముందుగా చెప్పే మాట.. చాలామంది దృష్టిలో బయట నుంచి కొని టిన్నులతో తెచ్చుకుంది మినరల్ వాటర్ కింద లెక్క.. ఆ నీరు ఎంత వరకూ సురక్షితమంటే కాస్త ఆలోచించాల్సిందే మరి.. ప్లాంట్ నీళ్లు తెచ్చుకున్నంత మాత్రాన సురక్షితం కాదు సుమా..! ఏదో మినరల్ వాటర్ తాగుతున్నామని పైకి చెప్పుకోవడం తప్ప.. బోరు వాటర్ కంటే అధ్వానమే మరి.. ఒకసారి మీరు మంచినీళు తెచ్చుకునే ప్లాంట్‌కు అని అనుమతులు ఉన్నాయో లేదో చూస్కోండి.. లేదంటే మీ ఆరోగ్యం గోవిందా!?మినరల్ వాటర్ అనుకుంటూ లీటరు రూ.20 పెట్టికొంటున్నాం. మినరల్స్ మాట దేవుడెరుగు.. అసలు అవి సురక్షిత తాగునీరేనా? అంటే ఆలో చించాల్సిందే. కలుషిత నీటి వల్ల వివిధ రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నా యంత్రాంగం ఉదాశీనంగా వ్యవహరిస్తోంది. దీంతో వాటర్ ప్లాంట్లు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. సరైన పర్యవేక్షణ.. నియంత్రణ లేక మామూలు నీటిని నింపేసి నీళ్లలా డబ్బును దోచేస్తున్నారు. ప్యాకెజ్డ్, ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ రంగం వేల కోట్ల రూపాయల వ్యాపారమైపోయింది. నేడు ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా వాటర్ ప్లాంట్లపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.పుట్టగొడుగుల్లా..తాగునీరు ఇండియన్ స్టాండర్డ్స్ (ఐఎస్) ప్రమాణాల ప్రకారం ఉండాల్సిందే. కానీ వాటర్ ప్లాంట్ల విషయంలో అది అమలుకావడం లేదు. వాటర్ ప్లాంటు పెట్టాలంటే బోరుకు వాల్టా చట్ట ప్రకారం స్థానిక సంస్థలు తదితర అనుమతు లు ఉండాలి. నీరు శుద్ధి చేసిన తర్వాత ప్యాకె ట్లు, బాటిళ్లలో ప్యాక్ చేసి విక్రయించాలంటే కచ్చితంగా ఐఎస్ఐ ఉండాలి. ప్రభుత్వ అధికా రులు వచ్చి ల్యాబ్‌తో సహా ఉన్నాయా లేదా అనే ది పూర్తిగా తనిఖీలు చేస్తారు. నమూనాలను మైక్రో బయాలజీ ల్యాబ్‌లకు పంపించి పరిశీలి స్తారు. ఇది తీసుకున్న తర్వాత ఫుడ్ సేఫ్టీ అధి కారులు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సర్టిఫికెట్ ఇస్తారు. ఇవి ఉంటేగానీ ప్యాక్ చేసి అమ్మడానికి వీల్లేదు. ఐఎస్ఐ లైసెన్స్‌కి ఏడాదికి రూ.1.25 లక్ష లు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం చాలా మంది వాటర్ ప్లాంట్ల యజమానులు నిబంధన లకు నీళ్లొదిలేశారు. లూజ్ వాటర్ పేరుతో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, నాసిరకం వాటర్ ప్యా కెట్లలో నీటిని నింపి విక్రయిస్తున్నారు. నిబంధ నల ప్రకారం లూజ్ వాటర్‌కి ఐఎస్ఐ10500 ప్రకారం నాణ్యతా ప్రమాణాలు ఉండాలి. వాటర్ ప్యాకెట్లు, బాటిళ్లప్లాస్టిక్‌లో నాణ్యతా ప్రమాణా లూ పాటించడం లేదు. చాలా ప్యాకెట్లలో నీరు ప్లాస్టిక్ వాసన వస్తుంటుంది. ఐఎస్ఐ కలిగిన బ్రాండెడ్ కంపెనీల లీటరు వాటరు బాటిల్ రూ.12-14 ఉంటే, నాసిరకం రూ.7-8కే దొరుకు తుంది. లాభం ఎక్కువగా వస్తుందనే కక్కుర్తితో నాసిరకం నీటినే అధికశాతం అమ్మకాలు సా గిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఐఎస్ సర్టిఫికెట్ కలిగినవి కేవలం 10 వరకూ ఉంటే, లేనివి 3 వేల పైమాటే. అసలు ఎన్ని వాటర్ ప్లాంట్లు ఎక్కడెక్కడ ఉన్నాయనే లెక్క యంత్రాంగం వద్ద లేకపోవడం గమనార్హం.మనమే పరీక్షించుకోవచ్చు..?మనం తాగేనీటిలో మెగ్నీషియం, కాల్షియం, సోడియం, పొటాషియం, ఇనుము, రాగి, జింక్ వంటివి కలిసిపోయి ఉంటాయి. వీటన్నింటినీ కలిపి మొత్తం కలిగి ఉన్న లవణాలు లేదా టోటల్ డిసాల్వుడు సాలిడ్స్ (టీడీఎస్) అంటా రు. టీడీఎస్‌తోపాటు పీహెచ్ స్థాయిలను బట్టి ఆ నీళ్లు మనం తాగొచ్చా లేదా అనేది నిర్ధారిస్తారు. టీడీఎస్ ఎక్కువగా ఉన్నా, పీహెచ్ స్థాయి 6 కంటే తక్కువగా 8.5 కంటే ఎక్కువగా ఉంటే రోగాల బారిన పడడం ఖాయం. టీడీఎస్, పీహెచ్ మీటర్లు బయట మార్కెట్లో దొరుకుతా యి. వాటితో మనం తాగేనీరు పరీక్షించవచ్చు.తాగునీటి ప్రమాణాలివే..తాగునీరు కచ్చితంగా ఐఎస్ఐ ప్రమాణాలకు లోబడి ఉండాల్సిందే.ప్యాకెజ్డ్ తాగునీరు ఐఎస్ఐ 14543 ప్రమాణాలు పాటించాలి. టీడీఎస్ సున్నా నుంచి 500 వరకూ ఉండాలి. మినరల్ వాటర్ ఐఎస్ఐ 13428 ప్రమాణాలతో టీడీఎస్ 150- 500 ఉండాలి. నాచురల్ డ్రింకింగ్ వాటర్ ఐఎస్ఐ10500 ప్రమాణాలు కలిగి టీడీఎస్ 0-2 వేలు వరకూ ఉండొచ్చు. ఏదైనా పీహెచ్ మా త్రం 6 కంటే తక్కువ 8.5 కంటే ఎక్కువ ఉండ రాదు. టీడీఎస్ అనేది ప్రాంతాలను బట్టి మా రుతుంటుంది. గోదావరి నీటిలో 150 ఉంటే, కృష్ణా నీటిలో 350 వరకూ ఉంటుంది. వర్షం నీటిలో అసలు టీడీఎస్ ఉండదు. ఆమ్ల గుణం ఉంటుంది. బోరు నీటిలో టీడీఎస్ 10 నుంచి 15 వేల వరకూ ఉంటుంది. రివర్స్ ఓస్మాసిస్ ప్రక్రి య అనేది టీడీఎస్ తగ్గించడానికి చేస్తారు. దీని వల్ల 50% నీరు వృథా కావడంతోపాటు అవ సరమైన లవణాలు పోతాయి. దాంతో లవ ణాలు కలిపి మినరల్ వాటర్‌గా అమ్ముతారు.

## అంగన్ వాడి కార్యకర్తలకు పోషణ బీ పడాయి బీపై శిక్షణ కార్యక్రమం



**కౌతాళం మార్చి22(నవభూమి):** కౌతాళంలోని యుపిఎస్ ప్రాథమిక పాఠశాలలో అంగన్ వాడి కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయసిడిపిఓ నరసమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పోషక పదార్థాలను గర్భిణీలకు అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లు గోవిందమ్మ , అంగన్ వాడి కార్యకర్తలు విజయలక్ష్మి , రోజ మేరీ ఆయా గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,మర్చి 22,(నవభూమి)::** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 52వ డివిజన్ ఇంచార్జ్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని.. 300మంది మహిళలకు రంజాన్ తోఫా చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రంజాన్ తోఫా పంపిణి కార్యక్రమం చేపట్టిన వైసిపి 52వ డివిజన్ ఇంచార్జ్ మహబూబ్ బాషాని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ పెర్నెటి కోటేశ్వర రెడ్డి,డివిజన్ కోఆర్డినేటర్ రమేష్,బివి కే యాదవ్,వెంకటేశ్వర్లు యాదవ్,పెంచలయ్య అజుము,మూస, నూరూ,జలీల్ వైసిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





**బాపట్ల - నవభూమి :**బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కర్లపాలెం లో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే ,వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు వడ్డించారు అనంతరం ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ , బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామి రెడ్డి , కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ముస్లిం సోదర సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### కలసపాడు ఎస్సై గణ మద్దిలేటి

**కలసపాడు మార్చి 22 ( నవభూమి ) :**కలసపాడు పట్టణంలో శనివారం ఎస్సై గణ మద్దిలేటి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు

